GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 10-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ఆర్టీసీని దివాళా తీయించి సామాన్యులపై అదనపు భారం

- అడ్డగోలు చార్జీలు కాంగ్రెస్ అసమర్థతే
- ఆడవాళ్లకు ఉచితమని చెప్పి మగవాళ్ల నుంచి 4 రెట్లు వసూల్
- ఒక్కొక్కరిపై నెలకు 500 భారం
- చలో బస్‌భవన్‌లో బీఆర్ఎస్ విమర్శలు
- సర్కారుకు వణుకు పుట్టించిన 'చలో బస్ భవన్'
- కేటీఆర్, హరీశ్ రావు సహా బస్‌భవన్‌ను ముట్టడించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు



మిగతా 2లో

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సామాన్యులకు నష్టం చేకూర్చేల నిర్ణయాలు తీసుకుంటున్న రేవంత్ సర్కార్‌పై గులాబీ దండు సైరన్ మోగించింది. అడ్డగోలుగా పెంచిన చార్జీలపై బీఆర్ఎస్ పార్టీ కదం తొక్కింది. చీటికి మాటికి చార్జీలను పెంచడం కాంగ్రెస్ సర్కారు అసమర్థతేనంటూ నినదించింది. ప్రయాణికులపై భారం మోపడాన్ని ఆక్షేపిస్తూ గులాబీ శ్రేణులతో కలిసి చలో బస్ భవన్ కార్యక్రమాన్ని చేపట్టి సర్కారు వెన్నులో వణుకు పుట్టించింది. ఈ నిరసనకు ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టించినా కేటీఆర్, హరీష్ రావుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సైన్యం ఎక్కడా వెనక్కి తగ్గకుండా ముందుకు కదిలి ముట్టడిని విజయవంతంగా పూర్తి చేసింది. హౌస్ అరెస్టులతో, పోలీస్ స్టేషన్‌లకు తరలింపు వంటి చర్యలతో పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా పార్టీ నేతలు, కార్యకర్తలు వెనకడుగు వేయలేదు.



# మాల్ "గోల్" మాల్

- విచ్చలవిడిగా నకిలీ ఆభరణాల అమ్మకాలు..
- కొనుగోలు చేసిన కొద్ది రోజులకే, రంగు మారుతున్న సిల్వర్.
- బంగారం, వెండి ధరలు పెరగడంతో పెరిగిపోతున్న మోసాలు..
- రెడీమేడ్ వెనుక, కాకి సరుకు చేర్చి జనాలను మోసం.
- నాణ్యత లేని ఆభరణాలతో ప్రజలకు కుచ్చుటోపీ..
- కుల వృత్తి వ్యాపారుల వద్ద ఒకలా.. రెడీమేడ్ షాపులలో మరోలా ఉండటం విడ్డూరం..
- రంగు మారితే రండి.. కడిగి మళ్ళీ ఇస్తామంటున్న షాప్ యజమానులు..

7లో

# యదేచ్ఛగా సాగుతున్న మట్టి దందా

- శివన్నగూడెం ప్రాజెక్ట్ నుండి, బయటికి వెళ్తున్న మొరం మట్టి
- టిప్పర్ల సాయంతో పొలిమేర దాటుతున్న వందలకొద్ది లోడ్లు.
- ప్రాజెక్టు కాంట్రాక్టర్ల సొంత భూములకు సైతం, రిజర్వాయర్ మట్టివాడకం.
- ప్రాజెక్టు పేరున ఇప్పటికే ఇసుక లూటి.. అసలు బయటికి నకిలీ ప్రాజెక్ట్ కి..!?
- ఈ దందా అధికారులకు తెలిసి జరుగుతుందా.. వారి కండ్లుకప్పి దళారులు జరుపుతున్నారా..!?

8లో



# బాలికపై లైంగిక దాడి

సైదాబాద్, అక్టోబర్ 9 : ఇంట్లో ఒంటరిగా ఉన్న ఎనిమిదేళ్ల బాలికపై ఇంటి సమీపంలో నివసించే యువకుడు లైంగిక దాడికి పాల్పడ్డ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పక్షం రోజుల కిత్రం జరిగిన సంఘటనపై బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఐఎస్ సదన్ డివిజన్లో నివసించే కుటుంబం కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నది. వారి కుమార్తె (8), కుమారుడు స్థానికంగా ఓ పాఠశాలలో చదువుకుంటున్నారు. పక్షం రోజుల క్రితం పాఠశాలకు వెళ్లి బాలిక, సోదరుడు ఇంటికొచ్చారు. అనంతరం సోదరుడు ఆడుకోవడానికి బయటకు వెళ్లాడు. ఇంటి సమీపంలో నివసించే ఒక యువకుడు (24) తన ఇంట్లోకి ఆ బాలికను తీసుకెళ్లి ఆమెను బెదిరించి లైంగికదాడికి పాల్పడ్డాడు. బాలికపై లైంగికదాడిని చూసిన సోదరుడు తల్లికి జరిగిన విషయం చెప్పాడు. దీంతో సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోక్సో కేసు నమోదు చేశారు.

# పార్ట్ టైమ్ ఉద్యోగం పేరుతో రూ.150 ఎర

**ప్రైవేట్ ఉద్యోగి నుంచి రూ.16 లక్షలు కొట్టేసిన సైబర్‌ఛీటర్స్**

ప్రైవేట్ ఉద్యోగి ఫోన్ నెంబర్‌ను వాట్సాప్ గ్రూప్‌కు యాడ్ చేసిన సైబర్‌నేరగాళ్లు పార్ట్‌టైం ఉద్యోగం అంటూ రూ. 150 ఎరగా వేసి రూ. 16 లక్షలు కాజేశారు. ఉప్పల్‌కు చెందిన బాధితుడి ఫోన్ నెంబర్‌ను సీఎంఈ టాస్క్ గ్రూప్ పేరుతో ఉన్న వాట్సాప్ గ్రూప్‌లో యాడ్ చేశారు. మూడు గూగుల్ మ్యాప్స్‌కు సంబంధించిన రివ్యూస్ రాయాలంటూ సూచనలు చేసి, ఆ తరువాత రూ. 150 బ్యాంకు ఖాతాకు పంపించారు. ఆ తరువాత సీఎంఈ గ్రూప్ పేరుతో ఉన్న టెలిగ్రామ్ ఛానల్‌లో నెంబర్‌ను యాడ్ చేశారు. %అందులో ఒక లింక్ పంపించి ఫుల్ టైమ్, పార్ట్‌టైమ్ జాబ్స్ ఉన్నాయని అందులో గూగుల్ మ్యాప్స్ రివ్యూ రాస్తే సరిపోతుందంటూ సూచనలు చేశారు. ఒకో టాస్క్‌కు రూ. 50 ఇస్తారని, అదే పెట్టుబడి పెట్టి టాస్క్‌లు తీసుకుంటే మంచి లాభాలొస్తాయంటూ నమ్మిస్తూ ఒక వెబ్‌సైట్‌లో యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌తో బాధితుడికి అకౌంట్ క్రియేట్ చేశారు. ఈ అకౌంట్ నుంచి టాస్క్‌లతో ట్రేడింగ్ చేయాలంటూ సూచనలు చేశారు. దీంతో బాధితుడు దఫ దఫాలుగా రూ. 6 లక్షల వరకు పెట్టుబడి పెట్టాడు. అయితే స్క్రీన్‌పై పెట్టిన పెట్టుబడి, లాభాలు కలుపుకొని రూ. 29 లక్షలు కనిపించాయి. అందులో నుంచి మొదట రూ. 10 వేలు డ్రా చేసుకున్నాడు, తరువాత లక్ష విత్ డ్రా చేసేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడు. వెంటనే మీ అకౌంట్ ఫ్రీజ్ అయ్యిందని, క్రెడిట్ స్కోర్ 80 శాతం పడిపోయిందంటూ సైబర్‌నేరగాళ్లు భయపెట్టారు. తిరిగి మీకు 100 క్రెడిట్ స్కోర్ కావాలంటే రూ. 10.36 లక్షలు డిపాజిట్ చేయాలని, దాంతో మీకు వీఐపీ యాక్సెస్ ఉంటుందంటూ నమ్మించారు. నిజమని నమ్మిన బాధితుడు ఆ మొత్తం డిపాజిట్ చేయడంతో స్క్రీన్‌పై రూ. 40 లక్షలు కన్పించాయి. విత్ డ్రా చేసుకోవడానికి ప్రయత్నించడంతో అది సాధ్యం కాలేదు. దీంతో ఇదంతా మోసమని గుర్తించి రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# మళ్లీ గుడుంబా ధూల్‌పేటలో వెలిసిన బట్టీలు

పదేళ్లుగా రూపుమాసిపోయిన గుడుంబా రక్కసి నగరంలోకి మళ్లీ ప్రవేశించింది. ఎంతోమంది అమాయకులను బలిగొని ఎన్నో వేల కుటుంబాలను రోడ్డున పడేసిన ఈ మత్తు మహమ్మారిని కేసీఆర్ సర్కారు సంపూర్ణంగా పారదోలితే కాంగ్రెస్ పాలనలో అది మళ్లీ నగరంలోకి ప్రవేశించింది. గురువారం నానక్‌రామ్‌గూడలో పట్టుబడిన గుడుంబా కేసుతో ధూల్‌పేటలో మళ్లీ గుడుంబా బట్టీలు వెలిసినట్లు తెలుస్తోంది. శేరిలింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నానక్‌రామ్‌గూడలో గత కొన్ని రోజులుగా గుడుంబా విక్రయాలు జరుగుతున్నాయి. ఈ మేరకు సమాచారం అందుకున్న శంషాబాద్ డీటీఎఫ్ పోలీసులు ఈనెల 8న గుడుంబా విక్రయాలకు పాల్పడుతున్న రేఖాబాయి, కిషన్‌సింగ్‌లను అదుపులోకి తీసుకుని విచారించారు. ధూల్‌పేటకు చెందిన రాధికాబాయి, శంకర్‌ల వద్ద లీటర్‌కు రూ.400 చొప్పున కొనుగోలు చేసి, నానక్‌రామ్‌గూడలో అమ్ముతున్నట్లు తేలింది. దీంతో కిషన్‌సింగ్, రేఖాబాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనతో ధూల్‌పేటలో మళ్లీ గుడుంబా తయారీ జరుగుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. శంషాబాద్ డీటీఎఫ్ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు ఆబ్కారీ పోలీసులు కిషన్‌సింగ్, రేఖాబాయిలపై కేసు నమోదు చేసినట్లు ధూల్‌పేట ఎక్సైజ్ సీఐ మధుబాబు తెలిపారు.

ధూల్‌పేట.. ఈ పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది గుడుంబా తయారీ. గుడుంబాను నిర్మూలించడం 2016 వరకు అప్పటి వరకు ఉన్న ఏ ప్రభుత్వానికీ సాధ్యపడలేదు. ధూల్‌పేటలో తయారయ్యే గుడంబా రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు సరఫరా జరిగేది. దీని వల్ల నగరంలో శాంతిభద్రతల సమస్యతో పాటు ఎంతో మంది అమాయకులు ఈ గుడంబా మహమ్మారికి బలయ్యేవారు. ధూల్‌పేట ప్రాంతంలో చాలా మంది మహిళలు యుక్త వయస్సులోనే వితంతువులుగా మారేవారు. దీనిపై తీవ్రంగా స్పందించిన నాటి కేసీఆర్ సర్కార్ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే ధూల్‌పేటపై దృష్టి సారించిన విషయం తెలిసిందే.

**అప్పట్లో రాత్రింబవళ్లు శ్రమించి..**

నగరాన్ని గుడుంబా రహిత రాజధానిగా మార్చాలంటే ముందు ధూల్‌పేటలో గుడుంబా తయ్యారీని పూర్తిగా రూపుమాపాలనే దృఢ సంకల్పంతో 2015నుంచి 2016 వరకు సంవత్సర కాలం పాటు గుడుంబా యుద్ధమే చేసిన విషయం తెలిసిందే. పోలీసులు, ఆబ్కారీ అధికారులు కలిసి రాత్రింబవళ్లు ప్రాణాలకు సైతం తెగించి గుడుంబా వ్యాపారులను పట్టుకుని కటకటాల్లోకి నెట్టడమే కాకుండా గుడుంబా తయారీదారులు, వ్యాపారుల కుటుంబాలను గుర్తించి వారికి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం, లోన్‌లు ఇవ్వడం తదితర చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. 2016, అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజు హైదరాబాద్ జిల్లాను గుడుంబా రహిత జిల్లాగా నాటి బీఆర్ఎస్ సర్కార్ ప్రకటించింది. కానీ పదేండ్ల తర్వాత మళ్లీ గుడుంబా బట్టీలు వెలియడం అటు అధికారులను విస్మయపరిస్తే ఇటు నగరవాసులను కలవర పెడుతున్నది.

# ఆర్టీసీని దివాళా తీయించి సామాన్యులపై అదనపు భారం

కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌ను పోలీసులు ఉదయమే హౌస్ అరెస్టు చేశారు. కుత్బుల్లాపూర్‌లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను గృహ నిర్బంధం చేశారు. అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో తెల్లవారుజామునే గృహ నిర్బంధం చేసి అక్కడి నుంచి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని హౌస్ అరెస్టు చేయగా, ఆయన ఆ తర్వాత బస్సులో ప్రయాణించి బస్‌భవన్‌కు చేరుకున్నారు. మల్కాజిగిరి చౌరస్తాలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ..పెరిగిన చార్జీలకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. ఆ తర్వాత బస్సులో ప్రయాణించి బస్‌భవన్‌కు వెళ్లారు. బస్సులో ప్రయాణిస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ వాణీదేవీలను పోలీసులను అంబర్‌పేట వద్ద అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్‌ను బస్‌భవన్ వద్ద పోలీసులు కొద్దిసేపు అడ్డుకొని ఆ తర్వాత అనుమతించారు. వెస్ట్ మారేడుపల్లిలోని ఎమ్మెల్యే తలసాని క్యాంపు కార్యాలయం నుంచి మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస యాదవ్, పద్మారావులు బస్ భవన్‌కు వెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. ఆ తర్వాత పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసి బస్ భవన్‌కు వెళ్లారు. కాగా బీఆర్ఎస్ చేపట్టిన చలో బస్ భవన్ కార్యక్రమానికి పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. ఆర్టీసీ క్రాస్ రోడ్డు నుంచి బస్ భవన్ వరకు మోహరించారు. ఓ వైపు బీఆర్ఎస్ శ్రేణులు



శాంతియుతంగా బస్ భవన్ వరకు తరలివస్తుండగా పోలీసులు ఘర్షణ వాతావరణం సృష్టించారు. దీంతో బస్ భవన్ పరిసరాలన్నీ రణరంగంగా మారాయి. కేటీఆర్, హరీష్ రావులు వివిధ మార్గాల నుంచి క్రాస్‌రోడ్డుకి చేరుకున్నాక పోలీసులు భారీ సంఖ్యలో వారిని బస్ భవన్ మార్గంలోకి అనుమతించకుండా అడ్డుకున్నారు. పోలీసులకు, బీఆర్ఎస్ నాయకులకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. బారికేడ్లను తప్పించి కేటీఆర్, హరీష్‌రావులు, ఎమ్మెల్యేలు బస్‌భవన్ మార్గంలోకి వెళ్లారు. కొంత దూరం వెళ్లాక మళ్లీ పోలీసులు బారికేడ్లతో మరో వలయం ఏర్పాటు చేశారు. అక్కడ కూడా మళ్లీ తోపులాట జరిగింది. ఆ వలయాన్ని సైతం తప్పించి ముందుకు కదలడంతో ఒక్కసారిగా కేసీఆర్ జిందాబాద్ అంటూ బీఆర్ఎస్ సైనికులు పెద్ద ఎత్తున నినాదాలు ఇవ్వడంతో పోలీసులు వారిని అనుమతించకుండా ఉండలేని యుద్ధ వాతావరణం ఏర్పడింది.

# రజకులు సర్పంచులుగా పోటీ చేయాలన్న గోపి రజక

**జెండాలు మోయడం కాదు అధికారం చేపట్టాలన్న శాగంటి వెంకటేష్**



**మేడ్చల్ మల్కాజిగిరి, అక్టోబర్ 09(క్రైమ్ మిర్రర్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటిసి, జడ్పీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్లుగా బరిలో ఉండాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్ర మండలం అంబేద్కర్ నగర్ ధోబీ ఘాట్ లోని రజక కమ్యూనిటీ హాల్లో జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్ , జిల్లా యూత్ అధ్యక్షులు పొలాస సాయి కుమార్ అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్,ఏదునూరి వీరన్న ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఏబీడీఇ ప్రకారం సీట్లు కేటాయింపు చేయాలని బీసీ -ఏ కు రావాల్సిన 12 నుంచి 14 శాతం ప్రకారం సీట్లు కేటాయింపు జరుగాలని కోరారు. గ్రామాల్లో ప్రతి రజక నాయకులు పోటీలో ఉండాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్ సూచించారు. పని చేసే పార్టీ నుంచి టికెట్ పొంది పోటీ చేయాలని లేని పక్షంలో ఇండిపెండెంట్ గా పోటీ చేయాలని కోరారు. అంతేకాకుండా మహిళలు పోటీ చేసి మన సత్తా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మైలారపు జనార్ధన్,కాప్ర మండల అధ్యక్షులు పొలాస కిరణ్ కుమార్, అంబేద్కర్ నగర్ కాలనీ అధ్యక్షులు చిమలకొండూర్ యాదగిరి ,కత్తెరపల్లి కుమార్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసం కార్యక్రమం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామము పరిధిలో అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సునీత సూపర్వైజర్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమము నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సునీత సూపర్వైజర్ మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు కిషోర్ బాలికలకు గర్భవతి బాలింత కిషోర్ బాలికలు అన్ని విటమిన్స్ తో కూడిన ఖనిజాలతో కూడిన లవణాలతో కూడిన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని గర్భవతి ఎక్కువ మోతాదులో ఎక్కువసార్లు పండ్లు పాలు గుడ్లు, ఆకుకూరలు మొలకెత్తిన గింజలని ఐరన్ లభించే ఆహార పదార్థాలను ప్రతినిత్యం తీసుకోవాలని బాలింత తన బిడ్డకు పాలు ఇవ్వాలి కాబట్టి అన్ని పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకొని బిడ్డకు సమృద్ధిగా పాలను అందించే విధంగా ఆ బిడ్డకు తనకు ఎలాంటి వ్యాధి నిరోధించుకుని శక్తి కావాలిఎలాంటి అనారోగ్యాన్ని బారిన పడకుండా ఉండాలి పౌష్టికాహారం తీసుకోవాలి అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే ఏడు నెలల తర్వాత బిడ్డకు బాలామృతాన్ని వినియోగించుకోవాలి అంగన్వాడి కేంద్రంలో గర్భవతి బాలింతలు ఆరోగ్య లక్ష్మి భోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలి కిషోర్ బాలిక ఎదిగే అమ్మాయి పోషకాలు ఉన్న ఆహారాన్ని బలమైన ఆహారం తీసుకోవాలి ఎందుకంటే అమ్మాయిలకు రక్తహీనత బారిన పడకుండా ఐరన్ క్యాల్షియం ఉండే ఆ హారపదార్థాలని ప్రతినిత్యం పల్లి పట్టీలు నువ్వులు ఉండలు కిశోర బాలికలు తీసుకొని ఇలాంటి విటమిన్స్ లోపానికి గురికాకుండా ఉండాలి ప్రతినిత్యము రాగి జావా పౌష్టికాహారాన్ని ఎదిగే కిశోర బాలికలు కూడా తీసుకోవాలి . పౌష్టికాహారం పైన అవగాహన కల్పించడం జరిగింది పోషణ మాసం పై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి ఆర్ మాధవి ఏఎన్ఎం రెబిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు అంగన్వాడి టీచర్లు అంజమ్మ లలిత ధనమ్మ గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు

# 11న అంగరంగవైభవంగా రాయదుర్గం లో మల్కంచెరువు కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :**శేరిలింగంపల్లి నియోజకవర్గం, గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గంలోని మల్కం చెరువు కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట 09వ తేదీ గురువారం నుండి11వ తేదీ శనివారం రోజు వరకు అంగరంగ వైభవంగా పూజలు జరుగుతాయి. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వేద శాస్త్ర పండితులచే అంగరంగ వైభవం గా నిర్వహిస్తారని గ్రామస్తులు తెలిపారు. కావున గ్రామస్తులు, పెద్దలు, చిన్నలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపా కటాక్షాలకు పాత్రులై ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వుండేలా అమ్మవారి ఆశీస్సులు పొందే అదృష్టం నోచుకోగలరని రాయదుర్గం బస్తీ ప్రజలు కోరుతున్నారు. అలాగే అమ్మ వారి ఆలయ నిర్మాణం కోసం కృషి చేసిన ఆర్డీవో, కలెక్టర్, ఎం ఆర్. ఓ పోలీసు ఉన్నత అధికారులు, సిబ్బంది కి ఈ సందర్భంగా రాయదుర్గం ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. రాయదుర్గం నందు నూతనంగా నిర్మితమైన దేవాలయంలో, 10-10-2025 శుక్రవారం ఉదయం 6 గం.ల సాయంత్రం పూజా శయ్యాది వాసం, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ జరుగును. స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర, దక్షిణాయము, శిరదృతువు ఆశ్వయుజ బహుళ పంచమి శనివారం రోహిణి నక్షత్రయుక్త వృచ్చిక లగ్నమందు 11-10-2025 ఉ. 9.05 ని.లకు శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ విగ్రహ ప్రతిష్ట జరుపబడును ఈ దైవ కార్యక్రమం నందు భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కాగలరు అని రాయదుర్గం వాస్తవ్యులు తెలిపారు. శనివారం. ఉదయం 6 గంటలకు గణపతి పూజ,మండప పూజ, హోమంశ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనం అభిషేకం,హారతి,అర్చన,నివేదన,మంత్రపుష్పం పూర్ణాహుతి హోమం,తీర్థప్రసాద వితరన 4 గంటలకు బోనాల కార్యక్రమం జరుగుతుంది. గణపతి పూజ, మండప పూజ, హోమం, ద్విధివాసం, హోమం, పుష్పాదివాసం హోమం ఫలాదివాసం హోమం, హారతి తీర్థప్రసాద వితరణ లో భక్త మహాశయులు పాల్గొనీ విజయవంతం చేయవలసింది గా రాయదుర్గం వాస్తవ్యులు ఈ సందర్భంగా తెలిపారు.




# బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కాన్సీరామ్ వర్ధంతి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు మాన్యశ్రీ కాన్సీరామ్ 19 వ వర్ధంతి కార్యక్రమాన్ని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు ఉద్యమకారులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు రాజ్యాంగం అమలు కోసం కాన్షిరాం కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్ గుండు కృష్ణ సాయిని యాదగిరి సాంగిశెట్టి క్రిస్టఫర్ మస్కు నరసింహ,చేగురి అజయ్ ఎడవెల్లి చందు విజయ్ రాజు కృష్ణ స్వామి వెంకటేశం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు**

**భువనగిరి, అక్టోబర్ 09(క్రైమ్ మిర్రర్):** జరగబోయే సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశం జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రజాప్రతినిధులుగా సిపిఎం ప్రాతినిథ్యం వహించిన గ్రామాలలో, మండలాలలో ఎలాంటి అవినీతికి తావులేకుండా గ్రామాల, మండలాల సమగ్రాభివృద్ధి ధ్యేయంగా పనిచేశారని అన్నారు. నిరంతరం గ్రామాల్లో ఉన్న రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, కార్మికుల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలలో ముందుండి పని చేశారని తెలిపారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు డబ్బుకు, మద్యం, అలవికాని హామీలకు మోసపోకుండా నిరంతరం ప్రజల సమస్యలే ఎజెండాగా పని చేస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశానికి మండల కార్యదర్శివర్గ సభ్యురాలు కొండమడుగు నాగమణి అధ్యక్షత వహించగా ఇంకా ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, గ్రామ శాఖ కార్యదర్శి కూకుంట్ల కృష్ణ, సభ్యులు కొండ లక్ష్మయ్య, కాసారం మల్లయ్య, కొండ హైమావతి, కూకుట్ల చొక్కాకుమారి తదితరులు పాల్గొన్నారు.



# విపక్షాలు బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకం

టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై విపక్షాలు వ్యతిరేకంగా ఉన్నారని టిపిసిసి ఉపాధ్యక్షులు ఆయిళ్ళ నివాస్ గౌడ్ ఆరోపించారు. రిజర్వేషన్ తో రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని జనగణనలో కులగన చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి ప్రత్యేక చట్టం తెచ్చి స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ నలభై రెండు శాతం బీసీలకు కల్పించాలని ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే విపక్షాలు అడ్డుకుంటున్నాయని ధ్వజమెత్తారు. కడ్తాల్ మండలం మైసిగండిలో గురువారం డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు నేనావత్ భీక్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సభావత్ బిచ్య నాయక్ లతో కలిసి విలకారుల సమావేశంలో మాట్లాడారు. ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపితే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో చర్చించకుండా బిల్లు పాస్ చేయకుండా 9 షెడ్యూల్ లో చేర్చకుండా తాత్సారం చేస్తుందన్నారు. రెండుసార్లు అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన బిల్లు రాష్ట్రపతి దగ్గర, గవర్నర్ దగ్గర బిల్లులు పెండింగ్లో పెట్టడానికి బిజెపి నాయకులే కారణమని శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. అదే విధంగా గత కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేస్తే అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం దానిని 23 శాతానికి తగ్గించి 11% రిజర్వేషన్ కోత విధించి బీసీలకు అన్యాయం చేసిందన్నారు. ఇప్పుడు అన్ని మార్గాల ద్వారా బీసీలకు న్యాయం చేయాలని తలంపుతో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే కొందరు బీసీ వ్యతిరేకులు నోటి కాడి ముద్దను లాక్కునే విధంగా కోర్టుకు వెళ్లి బీసీలకు వ్యతిరేకంగా బీసీ రిజర్వేషన్ వ్యతిరేకంగా పిటిషన్లు వేస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం దానికి కౌంటర్ వేసి బీసీ లకు న్యాయం చేసి ఎలక్షన్ జరుపలని ప్రయత్నం చేస్తు బిజెపి, టిఆర్ఎస్ లను కూడా హైకోర్టులో తమ పార్టీల పక్షాన ఆఫీడవిట్ వేయాలని విపక్ష పార్టీలను ప్రభుత్వం వేడుకున్న ఆఫీడవిట్ వేయకపోగా కాంగ్రెస్ పార్టీని నిందించడం ప్రజలను పక్కదోవ పట్టించడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ అదే విధంగా బిజెపి పార్టీలు హైకోర్టు కోరిన విధంగా రెండు వారాల్లోగా పార్టీల వాదనలు ఆఫీడవిట్ లు, రిప్లై లు, ఇవ్వాలని కోరిన విధంగా ప్రభుత్వంతో కలిసి హైకోర్టులో బీసీలకు అనుకూలంగా మద్దతుగా నిలిచి బీసీల పట్ల మీ వైఖరి చాటుకోవాలని లేనియెడల బీసీల ద్రోహుల పార్టీగా బిజెపి టీఆర్ఎస్ మిగిలిపోతాయని శ్రీనివాస్ గౌడ్ అన్నారు కేంద్రం లో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా బీసీల పక్షాన నిలువకపోతే ప్రజల్లో బిజెపి పార్టీ బీసీల వ్యతిరేక పార్టీగా మిగిలిపోతుందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సమావేశంలో చేకూరి వెంకటేష్, గురిగళ్ళ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ శంకర్, రామకృష్ణ, హిరాసింగ్ నాయక్, రామచంద్రనాయక్, స్టాలిన్ కిషన్ నాయక్ పంత్య నాయక్, జగన్ గౌడ్, బిక్షపతి, శబ్బు, తులసిరామ్ నాయక్, బోజి శంకర్, చాత్య, సుధీర్, సాయి కుమార్, ఆంజనేయులు గౌడ్, శివ, మురళి, సృజన్ తదితరులు పాల్గొన్నారు.



## సొంత నిధులతో రోడ్డు గుంతలు పూడ్చివేత

శంకర్ పల్లి ఆదాబ్ హైదరాబాద్ ఎలక్ట్రానిక్ మీడియా శివారెడ్డి

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్పల్లి మండలం ఆలంఖాన్ గూడ గ్రామానికి చెందిన శివారెడ్డి తన సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు నిర్వహించాడు. ఆలంఖాన్ గూడ గేటు నుండి ఊర్లోకి వెళ్లే రోడ్డుకు గుంతలు ఏర్పడడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది గురయ్యారు.ఈ విషయాన్ని గమనించిన సదరు మీడియా ప్రతినిధి శివారెడ్డి తన సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు నిర్వహించారు ఇలాంటి సమస్యను పట్టించుకోకపోవడం అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు చూసి చూడనట్టుగా వదిలేయడం బాధాకరంగా ఉందని సర్పంచ్ లేకపోవడం వల్ల ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం వలన ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని ఎదురు చూడకుండా నేనే ముందుకు సాగి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాను. అని ఆయన చెప్పాడు.

## నిధులు లేక నీళ్లు అమ్ముకుంటున్న గ్రామపంచాయతీ కార్యదర్శి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరుగ్రామపంచాయతీ ప్రభుత్వ ట్రాక్టర్ తో ప్రైవేటు వ్యక్తులకు నీళ్లు అమ్ముకుంటూ ప్రభుత్వ ఆస్తులను దుర్వినియోగం చేస్తున్న సంఘటన అరూరు గ్రామపంచాయతీలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే గ్రామపంచాయతీ కార్యదర్శి పై అధికారులకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అరూర్ గ్రామానికి చెందిన ప్రైవేటు వ్యక్తి ఇంటి నిర్మాణం కోసం గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ ద్వారా నీళ్లను అమ్ముకుంటున్నాడు విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ ను వివరణ కోరగా మాకు నిధులు లేకపోవడంతో నీటిని అమ్ముకుంటున్నామని అడగడానికి మీరు ఎవరని దురుసుగా సమాధానం ఇచ్చినాడు.ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రైవేటు వ్యక్తులకు నీళ్లు అమ్ముతున్న గ్రామపంచాయతీ సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తే చర్యలు తప్పవు

అనంతగిరి ఎస్ఐ నవీన్ కుమార్



**అనంతగిరి అక్టోబర్ 09 (క్రైమ్ మిర్రర్ ):** అనంతగిరి: సోషల్ మీడియా వేదికగా తప్పుడు పోస్టులు పెడుతూ అసత్య ప్రచారాలు, వ్యక్తిగత దూషణలు చేసేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, కేసులు నమోదు చేస్తామని అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో పోస్టులను, ఫోటోలు, వీడియోలను, వాట్సాప్ స్టేటస్ ద్వారా ఇతరులను కించపరిచిన, ఇతరుల వ్యాఖ్యలను షేర్ చేసే ముందు పరిశీలన చేయాలని అన్నారు. అది నిజమో కాదో నిర్ధారణ చేసుకోవాలని, వివాదాస్పదమైన పోస్టులకు దూరంగా ఉండాలని గ్రూప్ అడ్మిన్ కుడా పోస్ట్ పరిశీలన చేయాలని సూచించారు. అందరు కూడా గ్రామలలో స్నేహపూరిత వాతావరణం కలిగి ఉండాలన్నారు. సోషల్ మీడియాని పోలీస్ శాఖ ప్రతిరోజు పరిశీలిస్తుంది. కాబట్టి ప్రతి ఒక్కరు పోస్ట్ చేసే ముందు ఆలోచించి పోస్ట్ చేయాలని, లేనియెడల వారిపైన, గ్రూప్ అడ్మిన్ ల పైన కేసులునమోదు చేస్తామని ఎస్సై నవీన్ కుమార్ హెచ్చరించారు.

## మార్వాడి గోబ్యాక్ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా...కురుపాటి సుదర్శన్



**చండూరు, క్రైమ్ మిర్రర్:** తెలంగాణ ఉద్యమం తర్వాత అంతటి మహోత్తర ఉద్యమం మార్వాడి గోబ్యాక్ మూమెంట్ ఆ ఉద్యమాన్ని బుజాన వేసుకున్న యస్పి కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి....కుల, ప్రజా సంఘాలను కలుపుకొని జేఏసీగా ఏర్పాటు చేశారు. అందులో భాగంగానే నల్లగొండ జిల్లా చండూర్ డివిజన్ తుమ్మలపల్లి గ్రామానికి చెందిన కురుపాటి సుదర్శన్ ను తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియమించడం జరిగింది. కురుపాటి సుదర్శన్ విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న నన్ను గమనించిన రవి విద్యార్థి ఉద్యమంలోకి తీసుకోవడం, రాష్ట్రం రాగానే మా రాష్ట్రంలో మా వాటా అనే నినాదంతో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ల ఉద్యమం కొనసాగిస్తూ ఆ ఉద్యమంలో నన్ను నల్గొండ జిల్లా అధ్యక్షునిగా నియమించడం రిజర్వేషన్లు రాగానే తెలంగాణ రాష్ట్రాన్ని మార్వాడీలు పీడిస్తున్న విధానాన్ని పసిగట్టి మార్వాడి గో బ్యాక్ ఉద్యమాన్ని రచించి ఆ ఉద్యమంలో నన్ను కూడా క్రియాశీలక పాత్ర పోషించే విధంగా తోడ్పాటు చేస్తూ రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియమించిన పిడమర్తి రవి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పుడూ వమ్ము చేయలేదు భవిష్యత్తులో కూడా చేయనని తెలియజేస్తు మార్వాడి గో బ్యాక్ ఉద్యమంలో నా వంతు క్రియాశీలక పాత్ర పోషిస్తానని తెలియజేశారు.

# బీసీ సంఘాలన్నీ జేఏసీగా ఏర్పడాలి...బీసీ రిజర్వేషన్లు లేని ఎన్నికలు మాకొద్దు

- న్యాయబద్ధ హక్కులు సిద్ధించాకే ఎన్నికలకు జరుగాలి
- పెండింగ్ లో ఉన్న బిల్లును సాధించుకునేంతవరకు గవర్నర్ పై ఒత్తిడి తేవాలి
- హిందూ బీసీ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్



**కూకట్ పల్లి, అక్టోబర్ 09 (క్రైమ్ మిర్రర్) :** బీసీ సంఘాలన్నీ జేఏసీగా ఏర్పడ్డాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని హిందూ బీసీ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ బీసీలకు పిలుపునిచ్చారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పర్వత సతీష్ కుమార్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు లేని ఎన్నికలు మాకొద్దని, పార్టీ పరమైన రిజర్వేషన్లు సైతం మాకొద్దని అన్నారు. మా న్యాయబద్ధ హక్కులు సిద్ధించినాకనే ఎన్నికలకు వెళ్లాలని, అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని బీసీ సంఘాలకు పిలుపునిస్తున్నామని అన్నారు. గవర్నర్ దగ్గర పెండింగులో ఉన్న బిల్లుకు తక్షణము ఆమోదముద్ర సాధించుకునే దిశలో గవర్నర్ పై ఒత్తిడి పెంచే విధంగా, గవర్నర్ కు ఆదేశాలు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి పెంచే విధంగా కార్యాచరణ మొదలుపెట్టాలని అన్నారు. గవర్నర్ ఆమోదం ఒక్కటే సరిపోదని, 9వ షెడ్యూలు రక్షణే మన హక్కులను నిలబెట్టగలుగుతుందని, కాబట్టి బీసీ రిజర్వేషన్ బిల్లులకి 9వ షెడ్యూలు రక్షణ కల్పించేలా కేంద్ర ప్రభుత్వంపై, అధికారంలో ఉన్న బిజెపి నాయకులపై ఒత్తిడి పెంచుతూ ఉద్యమ కార్యాచరణ సాగాల్సిన అవసరం ఉందని అన్నారు. మనకు అన్యాయం ఎక్కడ జరిగిందో అక్కడనే నిలదీయాల్సిన అవసరం ఉన్నదని, భావోద్వేగాల సమయం కాదు అన్నారు.

# చలో బస్ భవన్ నిరసనకు ముందస్తుగా ఎమ్మెల్యే కృష్ణారావుని పోలీసులు ముందస్తు హౌస్ అరెస్ట్

- శాంతియుతంగా తమ సమస్యలను విడిపించే హక్కు లేదా..?
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు ఉదాహరణ...ముందస్తు అరెస్టు




**కూకట్ పల్లి, అక్టోబర్ 09 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ ఐక్య ప్రయత్నంలో భాగంగా నిర్వహించబోయిన “చలో బస్‌భవన్” కార్యక్రమానికి ముందు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఆర్టీసీ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా నిర్వహించబోయిన చలో బస్‌భవన్ కార్యక్రమాన్ని పోలీసులు నిరోధించడం ప్రజాస్వామ్యానికి భారీ ఆడ్డుకట్ట అని పేర్కొన్నారు. ప్రజలు అవసరమైనపుడు రాజ్యాంగబద్ధమైన మార్పుల కోసం శాంతియుతంగా తమ హక్కులను వినిపించే హక్కు కలిగి ఉన్నారని, దానిపై నిషేధాలు వేయడం అన్యాయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పరిపాలనకు ఓ ఉదాహరణగా మారిందని, ప్రజలు ఇప్పటికే ఈ ప్రవర్తనను తీవ్రంగా విమర్శిస్తున్నారని తెలిపారు. ఎన్ని నిర్బంధాలు చేసినా ప్రజలకు న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడి అమానుషం

- ఇది సాక్షాతూ భారత రాజ్యాంగంపై దాడి
- అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్కనాగరాజు



**బాలానగర్, అక్టోబర్ 09 (క్రైమ్ మిర్రర్) :** ఇటీవల భారతదేశం సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై సుప్రీం కోర్టులో జరిగిన దాడి ఆందోళన కలిగించే అంశం, తీవ్రంగా ఖండించవలసిన సంఘటన అని గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం అధ్యక్షులు కర్కనాగరాజు అన్నారు. ఈ సంఘటన మరువకముందే హర్యానా రాష్ట్రములో దళిత ఐ.పి.ఎస్ అధికారి ఉన్నతధికారుల వేధింపులను భరించలేక ఆత్మ చేసుకోవడం చాలా విచారకరం. దళితుల పై దాడులు, వేధింపులతో ప్రపంచం లో భారత్ నిజంగానే వెలిగిపోతుంది. న్యాయవ్యవస్థను ప్రతిబింబించే వస్త్రధారణలో ఉన్న న్యాయవాది, కోర్టులో ప్రధాన న్యాయమూర్తిపై చెప్పు విసరడం అనేది కేవలం వ్యక్తిపై దాడి కాదు ఇది న్యాయవ్యవస్థ గౌరవం, రాజ్యాంగ పరమాధికారం, ప్రజలకు న్యాయంపై ఉన్న నమ్మకంపై దెబ్బ అని కర్క నాగరాజు అన్నారు. ఇది ఒక్కసారిగా జరిగిన సంఘటన కాదు గవాయ్ షెడ్యూల్డ్ కులానికి చెందినవారు, ఈ అత్యున్నత పదవిని చేపట్టిన రెండవ దళిత వ్యక్తి ఈ నేపథ్యంలో ఈ దాడి వెనుక కుల ఆధారిత ద్వేషం ఉండొచ్చని విషయాన్ని విస్మరించలేం. ఒక న్యాయమూర్తి అది దేశ సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై కోర్టు రూమ్ లోనే ఇలాంటి అవమానం ఎదుర్కొనడం, రాజ్యాంగ విలువలను చెరిపేసే మత, కుల విద్వేషాలు ప్రమాదకర ధోరణిని సూచిస్తుంది అని తెలిపారు. ఒక న్యాయవాది తన మతభావాలకు రాజ్యాంగం, న్యాయవ్యవస్థ కంటే ఎక్కువ విలువ ఇవ్వడం అత్యంత ప్రమాదకరం. రాజ్యాంగం ప్రకారం ఎవరి విశ్వాసం, మతం లేదా భావోద్వేగం కూడా చట్టం కన్నా ఎక్కువ కాదు, మతపరమైన సిద్ధాంతాలకి ఎక్కువ విలువ ఉన్నచోట లౌకికత్వం, న్యాయస్వాతంత్ర్యం రెండూ ప్రమాదంలో పడతాయి అని అన్నారు. ఈ ఘటనపై తక్షణ కఠిన చర్యలు అవసరం. ఎస్సీ, ఎస్టి చట్టం, కోర్టు ధిక్కార చట్టం ప్రకారం దర్యాప్తు, భద్రతా లోపాలపై విచారణ, వృత్తినిషేధం వరకు చర్యలు తీసుకోవాలని, దేశ బాహిష్కరణ చేయాలి లేకపోతే ప్రజా స్వామ్యం ప్రమాదం లో పడే అవకాశం వుంది. దళితల పై దాడులు దేశంలో ఎక్కడో ఒక చోట రోజు జరుతున్నాయి. రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వం వెంటనే దర్యాప్తు చేపట్టి దోషులను అత్యంత కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో మరల ఎవరు ఈవిదంగా దాడులకు పాల్పడకుండా చూడాలని గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం తరపున కేంద్ర ప్రభుత్వాన్ని, జాతీయ ఎస్సి కమిషన్ ను డిమాండ్ చేస్తున్నామని అన్నారు.



# కూకట్ పల్లిలో క్రీడా స్ఫూర్తికై కీలక అడుగు

- డ్రగ్స్ కో హటావో' అమలు దిశగా క్రీడా ప్రోత్సాహంపై దిశానిర్దేశం
- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ ఇంచార్జ్ శివ సేన రెడ్డితో శేరి సతీష్ రెడ్డి మర్యాదపూర్వక సమావేశం

**కూకట్ పల్లి, అక్టోబర్ 09 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో యువతను క్రీడల వైపు మళ్లించి, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి కీలక అడుగు వేశారు. ఈ క్రమంలో మంగళవారం ఆయన నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు తెలంగాణా రాష్ట్ర స్పోర్ట్స్ ఆథారిటీ (ఎస్ఏఎటీ) చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ ఇంచార్జ్ కొత్తకపు శివ సేన రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో క్రీడా కార్యక్రమాలను బలోపేతం చేయడం, యువతలో క్రీడా స్ఫూర్తిని నింపడం, అలాగే క్రీడా వసతులను మెరుగుపరచడం వంటి అంశాలపై ఈ సమావేశంలో శేరి సతీష్ రెడ్డి చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజపుత్, మేకల మైకేల్, రేష్మ, మస్తాన్ రెడ్డి, కిట్టూ, పవన్, శ్రీధర్ చారి, రామక్రిష్ణ రెడ్డి, గిరి నాయుడు, రవాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట పాపయ్య నగర్ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

- ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, అక్టోబర్ 09 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటపాపయ్య నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జూపల్లి జనార్ధన్ రావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ లో పెండింగ్లో ఉన్న డ్రైనేజ్, సీసీ రోడ్ల నిత్మణ పనుల గురించి ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వెంకటపాపయ్య నగర్ కాలనీ లో త్రాగు నీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందించామని అన్నారు. కాలనీ వాసులు కోరిన విధంగా కొంతమేర పెండింగ్ ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులను శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో నిధులు మంజూరు చేసి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దేవేందర్, జీవన్ రెడ్డి, రాంచంద్ర రెడ్డి, వెంకటస్వామి గౌడ్, నరసింహులు, మహేందర్ రావు, దయాకర్, బాలాజీ, విక్కీ తదితరులు పాల్గొన్నారు.





## సమతుల్య ఆహారంతోనే రక్తహీనత నివారించవచ్చు

- ఆరోగ్య సూత్రాలు పాటించండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి
- ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి వెల్లడి

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** సమతుల్యత ఆహారంతోనే రక్తహీనత నివారించవచ్చని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి తెలిపారు. పోషణ్ అభియాన్ మాసోత్సవాల్లో భాగంగా చింతపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ముష్టిపల్లి హైస్కూల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి ముఖ్య అధిదిగా హాజరై మాట్లాడారు. బాలికలు రక్తహీనతకు గురికాకుండా ఉండాలంటే పౌష్టికాహారాన్ని తప్పక తీసుకోవాలని, చిరుధాన్యాలను మన పరిసరాల్లో దొరికే పండ్లను తీసుకోవడం వల్ల రక్తహీనతను నివారించవచ్చని, అంతేకాక కొన్ని ఆరోగ్య సూత్రాలు పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ గెజిటెడ్ హెడ్మాస్టర్ మునగాల శ్రీనివాసరావు, సూపర్వైజర్ వసంత, అంగన్వాడి టీచర్స్ సరస్వతి, సునీత, నిర్మల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్లొమా విద్యార్థిని అదృశ్యం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** పాలిటెక్నిక్ రెండవ సంవత్సరం చదువుతున్న స్నేహ అనే యువతీ ఉదయం వాకిట్లో ముగ్గులు వేస్తానంటు బయటికి వెళ్లి అదృశ్యమైన ఘటన మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో



చోటుచేసుకుంది. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శంకర్ కుమార్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం గాంధీ నగర్ లో నివాసం ఉండే తాండ్ర మహేష్ వయస్సు 40 తన కూతురు స్నేహ ఉదయం వాకిట్లో ముగ్గు వేస్తాను అంటూ బయటికి వెళ్లి అదృశ్యమైందని గాంధీ నగర్ లో నివాసం ఉండే శరత్ పై అనుమానం ఉందంటూ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఊహించినదే జరిగింది

- ప్రభుత్వ చేతగాని తనం వల్ల అయోమయంలో బీసీలు
- స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుటలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మరోసారి నిరూపితం అయింది
- బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి ఆగ్రహం

**క్రైమ్ మిర్రర్ కొందుర్గు:-** స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుటలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని హైకోర్టు స్టే విధించడం ద్వారా మరోసారి నిరూపితం అయిందని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రోజు కొందుర్గు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరాబాదరాగా చెల్లని జీవో తెచ్చి తామేదో బీసీ సామాజికవర్గాన్ని ఉద్ధరిస్తున్నట్టు షో చేసి చట్టం ముందు బోర్లా పడిందని అన్నారు. తెలంగాణ సమాజం ఎలక్షన్లు జరగవని ముందే ఊహించిందని, ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ నకిలీ జీవో ద్వారా ఎలక్షన్ నిర్వహిస్తామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం ఇప్పటికే రెండు సంవత్సరాల కాలనీ వృధా చేసిందని, తక్షణమే బీసీ సమాజానికి క్షమాపణలు చెప్పాలని అన్నారు. డ్రామాలు ఆపి ఎలా ముందుకు వెళితే ఎలక్షన్లు జరుగుతాయనేది ఆలోచన చేయాలని, రిజర్వేషన్ల పేరుతో బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ



ఊరుకోదని, ప్రజా కోర్టులో శిక్ష తప్పదని స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం కాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బోయ శంకర్, బీజేవైఎం నాయకులు బోయ అశోక్, నాయకులు యాదయ్య, శేఖర్, మహేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ను అడ్డుకున్న బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బిఎస్ ఆంజనేయులు

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు 42% రిజర్వేషన్ రాకుండా అడ్డుకున్న బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు బీసీలు బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కుల్కచర్ల మార్కెట్ కమిటీ ఛైర్మన్ బిఎస్ ఆంజనేయులు అగ్రహాన్ని వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తే, బిజెపి బీఆర్ఎస్ పార్టీల అగ్ర నాయకులు కుట్రలు పన్ని పరోక్షంగా బిల్లును ఆమోదించకపోవడం కోర్టులో కేసులు వేయడంతో స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయేలా చేసి బీసీల హక్కులను కాలరాచారని అన్నారు. నోటికాడికి వచ్చినా ముద్దను లాక్కున్న రెండు పార్టీలకు బీసీ నాయకులు బుద్ధి చెప్పాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు పెంట్టమీది వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుల్కచర్ల గ్రామ



మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, కుల్కచర్ల మాజీ ఎంపీటీసీ సెల్మిళా ఆనందం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతకాయల జంగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింలు, రమేష్, బక్కని వెంకటయ్య, కడుమూరు రాంరెడ్డి, కృష్ణయ్య, గండి లక్ష్మయ్య, వెంకటయ్య, వడ్డే రాములు, దండు మొగులయ్య, బోయిని సాయన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనలో ప్రతి ఒక్కరు ముందు ఉండాలి

- ఎన్ఆర్ఐ బుయ్యని రాఘవేందర్ రెడ్డి
- శివాలయ నిర్మాణానికి 40 వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందింజేత



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** మండలంలోని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనలో ముందు ఉండాలని ఎన్ఆర్ఐ బుయ్యని రాఘవేందర్ రెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలో ఘనపూర్ గ్రామంలో నిర్మిస్తున్న శివాలయానికి తనవంతుగా 60 సంచుల సిమెంటు 18 వేల రూపాయల విలువగల విలువ గల ఇసుక రెండు కలిపి సుమారు 40 వేల రూపాయల మెటీరియల్ రూపకంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా బుయ్యని రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ



తన ప్రాంతంలో ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశం చేతనే నా వంతు సహాయం శివాలయ నిర్మాణానికి చేయడం జరిగిందని వారు అన్నారు. కుల్కచర్ల మండల యువత చెడు మార్గంలో వెళ్లకుండా చిన్నప్పటినుంచి ఆధ్యాత్మిక చింతనలో ముందు ఉండాలని అలాంటి వారికి ఎప్పుడూ నా సహాయం ఉంటుందని రాఘవేంద్ర రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రాఘవేందర్ రెడ్డిని శాలువాతో పూలమాలతో సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు.

# మాల్ "గోల్" మాల్

- విచ్చలవిడిగా నకిలీ ఆభరణాల అమ్మకాలు..
- కొనుగోలు చేసిన కొద్ది రోజులకే, రంగు మారుతున్న సిల్వర్.
- బంగారం, వెండి ధరలు పెరగడంతో పెరిగిపోతున్న మోసాలు..
- రెడీమేడ్ వెనుక, కాకి సరుకు చేర్చి జనాలను మోసం.
- నాణ్యత లేని ఆభరణాలతో ప్రజలకు కుచ్చుటోపీ..
- కుల వృత్తి వ్యాపారుల వద్ద ఒకలా.. రెడీమేడ్ షాపులలో మరోలా ఉండటం విడ్డూరం..
- రంగు మారితే రండి.. కడిగి మళ్ళీ ఇస్తామంటున్న షాప్ యజమానులు..



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):-** అసలేదో నకిలీ ఏదో ఇప్పుడున్న పరిస్థితిలో కనిపెట్టడం కష్టమనే చెప్పుకోవాలి.. ప్రస్తుతం నకిలీ దందాలకు అడ్డాగా మారింది మాల్ టౌన్.. ప్రతి చిన్న వస్తువుకు సైతం, మాల్ పై ఆధారపడే ప్రజలు.. ఆ హడావిడిలో ఏది అసలో, ఏది నకిలీనో కనిపెట్టలేకపోతున్నారు. పెరుగుతున్న బంగారం, వెండి ఆభరణాల ధరలు దళారులకు భారీగా కలిసొస్తుందనే చెప్పాలి.!? అచ్చం వెండిలా కనపడే, నాణ్యత లేని గొలుసులను, ఆభరణాలను అమాయక ప్రజలకు అంటగడుతున్నారు వ్యాపారులు.!? రంగురంగుల అట్టాలలో, వెలుతురు చిమ్మే బల్బుల నడుమ, నకిలీని తలుక్కుమనిపించి ప్రజలను మోసం చేస్తున్నారు..!? రెడీమేడ్ షాపుల పేరుతో, ప్రజలను మోసం చేసి లక్షల సొమ్మును మూటగట్టుకుంటున్నారు.!? గొలుసులను కొనుగోలు చేసిన కొద్ది రోజులకే ఆ రంగు బయటపడుతుంది. తెలుపు రంగు గొలుసు రోజురోజుకు నలుపుగా మారి అనుమానం రావడంతో, ఇదేంది షేటు అంటూ దుకాణాలకు వెళ్తున్నారు ప్రజలు. ఎండకు, చెమటకు ఇలానే అవుతుంటాయని చెప్పి, రేపు రాపో వాషింగ్ చేసి ఇస్తానని కొత్త గొలుసులు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారు.! కులవృత్తి వారి వద్ద చేయించే ఆభరణాలు, ఎన్ని రోజులైనా చెక్కు చెదరకపోవడం, దుకాణాలలో కొనుగోలు చేసే ఆభరణాలు వారం తిరగకముందే మసి కావడంపై, అనేక అనుమానాలకు దారి తీస్తుంది.!? రెడీమేడ్ పేరుతో కాకి సరుకును తెచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.! రంగు మారితే తెల్లారి మరో చైన్ ఇవ్వడంపై, సర్వత్రా అనుమానాలకు దారితీస్తుంది.! అనుకోని అవసరాల నేపథ్యంలో, బహుమతుల నుండి, పెట్టుబడుల వరకు రెడీమేడ్ ను నమ్ముకున్న ప్రజలు మోసపోతున్నారు. మాల్ మాత్రమే కాకుండా, అనేక ప్రాంతాలలో ఈ దందా సాగుతుందని తెలుస్తుంది.!? అధికారులు చొరవ తీసుకొని, రెడీమేడ్ బంగారం, వెండి, గ్యారంటీ వస్తువులు అమ్మే షాపులపై నిఘా పెంచి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు..

## ఎంబిబిఎస్ విద్యార్థినిని సత్కరించిన భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట కు చెందిన సప్పిడి రాధాకృష్ణ-కుమారి దంపతుల కుమార్తె సప్పిడి అఖిల ఇటీవల జరిగిన నీట్ పరీక్షల్లో 7745 ర్యాంక్ కుమార్తెసాధించి భూపాలపల్లి ప్రభుత్వ కళాశాలలో ఉచిత సీట్ సంపాధించిన సందర్భంగా అఖిల ను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ అభినందించారు. అఖిల ని ఘనంగా సత్కరించి మిఠాయి తినిపించి భవిష్యత్తు లో మరెన్నో విజయాలను అధిరోహించాలని ఆశీర్వధించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ బస్ చార్జీలను వెంటనే తగ్గించాలి

- నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి బీఆర్ఎస్ నాయకుడు బక్కని సాయి

గండిపేట(క్రైం మిర్రర్): ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను ముప్పుతిప్పలు పెడుతుందని నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి బీఆర్ఎస్ నాయకుడు బక్కని సాయి అన్నారు. కాంగ్రెస్ సర్కార్ పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బస్సు భవన్‌కు బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బ్యాగరి విష్ణు, ధారా వెంకటేష్, దాసరి రాజు, దారా మహేందర్, బక్కని సాయిని గచ్చిబౌలి పిఎస్‌కి తరలించారు. ఈ సందర్భంగా బక్కని సాయి మాట్లాడుతూ ఇలాంటి అక్రమ అరెస్టులకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడేది లేదన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం బస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు.



## మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్ హౌస్ అరెస్ట్.

**గండిపేట(క్రైం మిర్రర్):** మాజీ శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్ ను రాజేంద్రనగర్ పోలీసులు గురువారం తెల్లవారుజామున హౌస్ అరెస్ట్ చేశారు. పెంచిన ఆర్టీసీ చార్జీలను తగ్గించాలని కోరుతూ టిఆర్ఎస్ పార్టీ బస్ భవన్ కార్యక్రమానికి పిలుపునిచ్చింది ఈ నేపథ్యంలో ఆయన ను ముందస్తుగా తెల్లవారుజామునే రాజేంద్రనగర్ పోలీసులు ఇంటికి చేరుకొని హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా స్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై పోరాడుతున్న తమను హౌస్ అరెస్టు చేయడం భావ్యం కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు పాలకులకు మంచిది కాదన్నారు. ప్రజలకు మెరుగైన ఆర్టీసీ సౌకర్యాలను అందించే బదులు రేట్లు పెంచడం దారుణం అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.



## పెంచిన బస్ చార్జీలను తగ్గించే వరకు తమ పోరాటం ఆగదు

- మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ యూత్ ప్రెసిడెంట్ అక్కెం రాఘవేందర్‌యాదవ్

**గండిపేట(క్రైం మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన బస్ చార్జీలను తగ్గించే వరకు తమ పోరాటం ఆగదని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ యూత్ ప్రెసిడెంట్ అక్కెం రాఘవేందర్‌యాదవ్ అన్నారు. ఛలో బస్ భవన్ పిలుపుతో బీఆర్ఎస్ నేతల హౌస్ అరెస్ట్ కాంగ్రెస్ ప్రభుత్వం బస్ చార్జీలు పెంచడంపై బీఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజేంద్రనగర్ ఇంచార్జీ పట్లోళ్ల కార్తీకరెడ్డి ఆదేశాల మేరకు ఛలో బస్ భవన్ పిలుపుతో బీఆర్ఎస్ నేతలు శాంతియుతంగా నిరసనను తెలుపుతామంటే బీఆరెస్ పార్టీ నేతల ఇళ్లను చుట్టుముట్టి పోలీసులు తెల్లవారుజామునే అరెస్టు చేశారన్నారు. పెంచిన చార్జీలను తగ్గించే వరకు మా పోరాటం ఆగదని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే ఉన్నాయని అన్నారు.



# ఓటు చోర్ పై సంతకాల సేకరణను విజయవంతం చేయాలి

**ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్**

**పట్టణంలోని 31 వార్డులో సంతకాల సేకరణ**

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**



**క్రైమ్ మిర్రర్ నల్లగొండ ఉమ్మడి జిల్లా బ్యూరో:** బిజెపి చేస్తున్న ఓటు చోర్ సంతకాల సేకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. గురువారం నల్గొండ పట్టణంలోని 31వ వార్డులో ఓట్ చోర్ పై పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డితో కలిసి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ బిజెపి ఓట్ చోర్ తో ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో అధికారంలోకి రావాలని చూస్తుందని ధ్వజమెత్తారు. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రంలో కూడా ఓట్ చోర్ కు పాల్పడిందని విమర్శించారు. రాత్రికి రాత్రి 60 లక్షల ఓట్లు నమోదు చేసిందని ఆరోపించారు. దీనిని నిరసిస్తూ ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టడం జరిగిందని తెలిపారు. రాహుల్ గాంధీ పిలుపుమేరకు టిపిసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజ్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు టిపిసిసిజిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, గ్రామాలలో ఓట్ చోరిపై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతి గ్రామంలో 100కు పైగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించి రాష్ట్రపతికి, ఎన్నికల కమిషన్ కు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల 15 వరకు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, పార్టీ శ్రేణులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఓట్ చోర్ పై నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మనిమద్దె సుమన్, పలువురు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా సాగుతున్న మట్టి దందా



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** శివన్నగూడెం ప్రాజెక్టు ఎంతోమంది దళారులకు ఊపిరిపోస్తుంది.. దళారుల పేరుతో ప్రాజెక్ట్ వారే దందాలు మొదలుపెట్టారని వినికిడి..!? స్థానికంగా దొరికే ఇసుకను తోడుకొని, ప్రస్తుతం గుప్పెడు ఇసుక కూడా దొరకని పరిస్థితి తెచ్చారు కొంతమంది..!? ప్రాజెక్టు నిండా ఎక్కడ చూసినా మసిబారిన ఇసుక కుప్పలు పెద్ద ఎత్తున దర్శనమిస్తాయి..!? కనీసం నాణ్యత కూడా చూడకుండా, ప్రాజెక్టుకు అదే ఇసుకను వాడుతున్నారని అనేక ఆరోపణలు వినబడుతున్నాయి..!? ఆ ఇసుకను ఎక్కడినుంచి తెస్తున్నారనేది అందరికి తెలిసిన విషయమే.. ఆ ఇసుకలో చాలామందికి వాటా ఉందని అనుకుంటారే తప్ప, నిజమని ఎవరికీ తెలియదు..!? రిజర్వాయర్ నిర్మాణం దృఢంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నిర్మాణంపై, అనేక స్థానిక నాణ్యతలపై అనుమానాలు ఉన్నాయి.!? రిజర్వాయర్ పేరు చెబుతూ, చర్లగూడెం చెరువు నుండి టిప్పర్ల ద్వారా లెక్కలేనంత ఇసుకను నల్లబజారుకు తరలించారు.!? ఇదే కాకుండా ప్రస్తుతం, శివన్నగూడెం రిజర్వాయర్ నుండి మొరంమట్టి 100 ట్రిప్పులు, పొలిమేర దాటుతున్నాయి.! అధిక లోడ్లు, అతివేగం కారణంగా రోడ్లు డ్యామేజ్ అవుతున్నాయి..!? ఇంత జరుగుతున్నా ఆర్అండ్బీ



అధికారులు, సంబంధిత రెవెన్యూ అధికారులు, ఇతర శాఖ అధికారులు పట్టించుకోకపోవడం వల్ల, దళారులకు ధరణి ధర పలుకుతుంది..!? రిజర్వాయర్ కాంట్రాక్టర్లు కొనుగోలు చేసిన భూములకు సైతం, ఇక్కడి నుండే మట్టి తరలించడం విడ్డూరమనే చెప్పాలి..!? నేనే రాజు నేనే మంత్రిననే విధంగా, కొంతమంది చేస్తున్న చేష్టలు, ప్రభుత్వంపై చెడ్డ పేరు తెస్తుంది.! ఒకటికి రెండు రెండుకు పది రాసే చిత్రగుప్తుడి లెక్కల వల్ల, ప్రభుత్వ ఖజానాకు భారీ గండి పడుతుంది.!? ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని, నల్ల దందాను ఆపేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# ఆర్టీసీ బస్ చార్జీలను పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారు

**మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ**

గండిపేట(క్రైం మిర్రర్): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఇప్పుడేమో ఆర్టీసీ బస్ చార్జీలను పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తుందని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. భారత రాష్ట్ర సమితి ఇచ్చిన ఛలో బస్ భవన్ పిలుపు మేరకు మణికొండ మున్సిపాలిటీ నుంచి బయలుదేరి పుప్పాలగూడ నివాసి మాజీ మంత్రి హరీష్‌రావుతో కలిసి వారి వెంట మెహిదీపట్నం వద్ద బస్సు టికెట్లు తీసుకోని మరి బస్ భవన్‌కు తరలివెళ్ళినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, శ్రీశైలం, భానుచందర్, సుమనళిని, మహేందర్, సింగదాసరి శ్రీబాబు, రాజేంద్రప్రసాద్, విజయలక్ష్మి, బాబురావు, యాలల కిరణ్ తదతరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్**



**గండిపేట(క్రైం మిర్రర్):** ఆర్టిసి చార్జీల పెంపుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన చలో బస్ బస్భవన్ ముట్టడి పిలుపు నేపథ్యంలో ముందస్తుగా అక్రమంగా హౌస్ అరెస్టులు పోలీస్ స్టేషన్లో నిర్బంధం ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడమేనని బిఆర్ఎస్ పార్టీ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్ అన్నారు. ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచడాని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఉద్రిక్తతల మధ్య బస్సు భవన్ ముట్టడి విజయవంతమైందని రావులకోల్ల నాగరాజు అన్నారు. ముందస్తుగా అరెస్టు చేయడం పోలీస్ స్టేషన్కు తరలించడం ప్రజాస్వామ్య ని అపహాస్యం చేయడమేనని రావుల కోళ్ల నాగరాజు అన్నారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు అని ప్రగల్బాలు పలికి బస్సులు ఎక్కువ ఏర్పాటు చేయకుండా ఉన్న బస్సులు తగ్గించి మహిళలని ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా బస్సు చార్జీలు పెంచడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు పేరుతో మహిళలను మభ్యపెడుతూ పురుష సమాజానికి ఆర్టీసీ టికెట్ ధరను డబల్ చేయడం పురుషులను మోసం చేయడమేనని, ఏ విధంగా ఫ్రి బస్సు సౌకర్యం ఎట్లా అయితదని నాగరాజు ప్రశ్నించారు తెలంగాణ ప్రజలను మోసం చేయడమే ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని ఆర్టీసీకి 1353 కోట్ల బకాయిలు ఇవ్వకుండా ఆర్టీసీని ప్రైవేట్ పరం చేసే విధంగా ఉద్యోగులను మోసం చేస్తుందని రావులకోల్ల నాగరాజు అన్నారు. ఆర్టీసీ పెంచిన చార్జీలు తగ్గించాలని మహిళలకు ఫ్రీ బస్సు పేరుతో పురుషులకు డబల్ రేటు టికెట్ ధరను పెంచడం ఏమిటని రాముడు యాదవ్ ప్రశ్నించారు పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను వెంటనే తగ్గించే వరకు పోరాటం ఆగదని మధ్యతరగతి ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని, ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేయ నివ్వకుండా అక్రమంగా అరెస్టులతో అణిచివేతకు పాల్పడుతున్నదని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులను హౌస్ అరెస్టులు పోలీస్ స్టేషన్ తరలించి నిర్బంధించడం హేయమైన చర్య అని రాముడు యాదవ్ అన్నారు.